RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 17 పేజీలు - 08 సోమవారం 15 డిసెంబర్ 2025

# లింగయ్య, యాకయ్య, సుజాత స్మారకంగా నైనాల గ్రామంలో అభివృద్ధి జలధార

**10వ వార్డు, ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ సౌజన్యంతో బోరు ఏర్పాటు**

**కంటమహేశ్వర స్వామి సన్నిధిలో ప్రజలకు తాగునీటి శాశ్వత భరోసా**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 14:** నెల్లికుదురు మండల కేంద్రంలోని నైనాల గ్రామ అభివృద్ధిలో భాగంగా చిర్ర లింగయ్య , పెరుమాళ్ళ యాకయ్య, నలమాస సుజాత స్మారకార్థంగా గ్రామ 10వ వార్డులో అభివృద్ధి కార్యక్రమం చేపట్టారు. గ్రామ 10వ వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ సౌజన్యంతో కంటమహేశ్వర స్వామి గుడి ముందు బోరు వేయించడం జరిగింది. ఈ బోరు ద్వారా స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ కార్యక్రమానికి నైనాల గ్రామ సర్పంచ్ యాసం సంధ్య రమేష్ ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో ప్రతి వార్డుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ పాలనకు ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, వార్డు ప్రజలు, యూత్ నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్మారకార్థంగా చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామంలో ఐక్యతకు, సేవాభావానికి ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు.

# పల్లివాడ గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

- **పల్లివాడ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**
- **కంభంపాటి. శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 14:** పల్లివాడ గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపినారురాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామంలో ఉన్న ప్రతి పేదవాడికి మనస్ఫూర్తిగా అందిస్తా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూ గ్రామంలో అందరినీ కలుపుకొని ఐక్యమత్యంగా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని గత 30 సంవత్సరాల నుంచి గ్రామాన్ని మాత్రమే నమ్ముకుని గ్రామ ప్రజలే దేవుళ్ళు అనుకొని ఏ లాంటి వ్యాపారాలు లేకున్నా ఆర్థిక వనరులు లేకున్నా పార్టీ ని నమ్ముకుని పల్లివాడ గ్రామ ప్రజలే నా ఆత్మీయ బంధువులు అనుకొని ముందుకు సాగుతున్న ఒక్కసారి పల్లివాడ గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలనుగ్రామ పెద్దలను నా అక్క చెల్లెలు అన్నదమ్ములను వేడుకొనగా పల్లివాడ గ్రామ సర్పంచ్ అవకాశం ఇచ్చినందుకు మీ ఆత్మీయ సోదరుడు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్సర్పంచ్ పల్లివాడ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపినారు

# ఇలాగే కష్టపడి పనిచేయండి

- **పాలమూరు ఎంపీ డీకే అరుణ**
- **షాద్ నగర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసిన సర్పంచులు, ఉపసర్పంచ్, వార్డు మెంబెర్స్ తదితరులు**
- **నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ లను వార్డు మెంబెర్స్ ను సన్మానించిన డీకే అరుణ**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 14:** ఎన్నికలు ఏవైనా ఇలాగే కష్టపడి పని చేయాలని ఫలితం సాధించాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ నూతన సర్పంచులకు సూచించారు. షాద్ నగర్ నియోజక వర్గంలో నూతనంగా గెలుపొందిన కొందుర్గు మండలం పర్వతాపూర్ బిజెపి సర్పంచ్ బోయ అశోక్, ఫరూఖ్ నగర్ మండలం కడియాల కుంట సర్పంచ్ రాజు నాయక్ ఇద్దరు బిజెపి సర్పంచ్ లు నలుగురు ఉపసర్పంచ్ లు వెల్జెర్ల గ్రామ మిత్రపక్షాల అభ్యర్థి బాబు నాయక్ డా. వెంకటేష్ యాదవ్, వీరన్నపేట్ గ్రామం పరిగి శివకుమార్, నాగుల పల్లి గ్రామం సుమన్ గౌడ్, కమ్మదనం గ్రామం నారాయణ రెడ్డితోపాటు 55 మంది వార్డు మెంబెర్స్ బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 150 మంది మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణను జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారికి డీకే అరుణ శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. అరుణమ్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పూర్తి సహాయసహకారాలు అందిస్తానని ఎంపీ డీకే అరుణ హామీ ఇచ్చారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రకటించిన తాయిలాలు,డబ్బు, మద్యం ప్రలోభాలకు తలొగ్గకుండా కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అండగా నిలుస్తూ.. నిస్వార్ధంగా పని చేస్తారని నమ్మి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా, ఉప సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా ఆశీర్వదించి, ఎన్నుకున్న ఆయా గ్రామ ప్రజలకు ఎంపీ డీకే అరుణ ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీగా, నిబద్ధతతో పని చేయాలని, నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని ఎంపీ డీకే అరుణ సూచించారు. ఎంపీ నిధుల నుంచి ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, చేగు సుధాకర్ అప్ప, శ్యామ్ సుందర్ రెడ్డి, బల్ వంత్ రెడ్డి, మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, ఎదిర రాజు అనేమోని కృష్ణ యాదవ్, కుడుముల బాల్ రాజ్ ,అనూష, బీమ్ రాజ్,కాటం రాజు, వనం శ్రీనివాస్, ఇంద్రసేన రెడ్డి, హన్మంతు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# వాస్తవాలను ప్రతిబింబించడంలో జర్నలిస్టు "సాయి" స్టయిలే వేరు

- **షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ**
- **టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ ఎలక్ట్రానిక్**
- **మీడియా జనరల్ సెక్రెటరీ సాయినాద్ రెడ్డి జన్మదిన వేడుకలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 14:** వాస్తవలను ప్రతిబింబించడంలో ఆర్ టివి సాయినాథ్ రెడ్డి స్టైల్ వేరని టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.డి ఖాజాపాషా కేపీ అన్నారు. కేపీ స్వగృహంలో టీయూడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ సాయి నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పాల్గొని సాయి నాథ్ రెడ్డిని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఖాజాపాషా కెపి మాట్లాడుతూ...సమాజంలోని సమస్యలను వెలికి తీసే బాధ్యత జర్నలిస్టులదే అని పేర్కొన్నారు. ప్రజల తరఫున నిలబడి నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వృత్తిపరంగా నిబద్ధతతో, నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల కృషి అభినందనీయమని కొనియాడారు. జర్నలిస్టుల విలువలు బలపరిచేలా నడుచుకోవాలని సూచించారు. జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజాసేవ అని తెలిపారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. తన జన్మదినాన్ని జర్నలిస్టుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ నాయకులు రాకేష్, బైరమోని మహేష్, శ్రీనివాస్, శేఖర్, కృష్ణ, దిర్శనం శంకర్, వానరాసి జగన్, మల్లేష్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గెలిచే అభ్యర్థిని నేనే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నా పెద్దపులి శ్రీనివాస్

**రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి గ్రామంలో గెలిచేది నేనే**



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండపూడి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల రాజకీయాలు రసవత్తరంగా మారాయి ఎవరు గెలుస్తారో తెలియని పరిస్థితి సర్పంచ్ అభ్యర్థి పై ఉత్కంఠంగా ఎదురు చూస్తుంటే గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైనే ఎక్కువ ఆశలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దపులి శ్రీనివాస్ పేరు తెలియని వారు గ్రామంలో ఎవరు ఉండరు చిన్నపిల్లల నుంచి మొదలుకొని పెద్దవారి దాకా అరే శ్రీను ఒరేయ్ శ్రీను రారా శ్రీను అంటూ పిలిచిన పలికే మనస్తత్వం చిన్నల నుంచి మొదలుకొని పెద్దల దాకా కలివిడిగా కలిసిపోయే మనస్తత్వం పదిమందికి సహాయం చేసే దానగుణం అవసరమైతే ఖర్చుపెట్టే మనస్తత్వం కలవాడు అలాంటి అభ్యర్థికే గ్రామంలో మొగ్గు ఎక్కువ గ్రామంలో ఎక్కడ చూసినా అదే పేరు ఎవరి నోట విన్న అదే పేరు ఈసారి గెలిచేది పెద్దపులి శ్రీనివాస్ అంటున్నారు పార్టీలకు అతీతంగా గ్రామంలో అందరితో కలిసి మెలిసి కలివిడిగా ఉండే మనిషిగా అతనికి ప్రత్యేక గుర్తింపు అది కలిసి వచ్చే అంశం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏట్టి పరిస్థితుల్లోనూ గెలిచే అభ్యర్థి పెద్దపులి శ్రీనివాస్ అంటున్నారు కానీ గ్రామంలో పరిస్థితి ఎలా ఉందో రానున్న రెండు రోజుల తర్వాత తెలుస్తుంది చూద్దాం గ్రామ రాజకీయాలు ఎలా ఉన్నాయి అని ఏది ఏమైనా మండల కేంద్రంలోని అన్ని గ్రామాలతో పోలిస్తే గుండెపూడి రాజకీయాలు వాడి వేడిగా ఉన్నాయి ఈసారి ఎవరు గెలుస్తారో అని గ్రామ ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు

# శ్రీరామ నామమే జగత్ రక్ష

**హైందవ ఐక్యతే యావత్ భారతావనికి శ్రీరామరక్ష**

**సత్సంగ సమావేశంలో ముఖ్య అతిథి బండారి రమేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 14:** హైందవ ఐక్యతే భారతావనికి శ్రీరామరక్ష అని, శ్రీరామ నామమే జగత్ రక్ష అని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర ప్రముఖ్ బండారి రమేష్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని భగీరథ కాలనీ డ్రీం విల్లాస్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో విశ్వహిందూ పరిషత్ పానుగంటి రోజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సత్సంగ్ సమావేశానికి బండారి రమేష్ హాజరయ్యారు. ఈ సత్సంగ్ సమావేశంలో బండారి రమేష్ మాట్లాడుతూ కలియుగంలో మన యావత్ మానవాళి ఆ యుగపురుషుడు, పితృ వాక్య పాలకుడు, ఏక పత్నీ వ్రతుడు అయినటువంటి శ్రీరాముడి బాటలో నడుచుకోవాలని తెలియచేశారు. ఈ యొక్క సత్సంగ సమావేశంలో విహెచ్ పి విభాగ్ సహ కార్యదర్శి మఠం రాచయ్య, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయురాలు గంతల భాగ్యవతి,నరహరి, యోగ పానుగంటి శశిధర్, రంగయ్య, బాలబ్రహ్మచారి, హనుమంత్ రెడ్డి, కోటేష్, హరిత, కాలనీ పెద్దలు, మహిళామణులు యువతి, యువకులు పాల్గొనడం జరిగింది.

# సిరిపురం గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

**అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి సర్పంచ్ సిరిపురం**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 14:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన బిజెపి బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి500 కు ఓట్ల పైన మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి గెలుపొందినారు సిరిపురం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీ ఊరి బిడ్డనైన నన్ను ఆదరించినందుకు గ్రామంలో అమ్మలకు అక్కలకు అన్నలకు తమ్ములకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపినారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి పేదవాడికి అందిస్తానని నన్ను సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళల రుణపడి ఉంటానని సిరిపురం గ్రామ సర్ప ంచ్అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపినారు

# ప్రజా సమస్యలు వెలికి తీయాలి: ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**- జర్నలిస్ట్ సాయినాథ్ రెడ్డికి ఎమ్మెల్సీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 14:** పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రటరీ సాయినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. వార్తల ద్వారా సమస్యలను మాత్రమే కాకుండా, వాటికి పరిష్కార మార్గాలు కూడా సూచించే దిశగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా, నిజాయితీతో, నిర్భయంగా జర్నలిజం కొనసాగించాలని సూచించారు. జర్నలిస్టులు ప్రజల గొంతుకగా మారి, పాలకులకు ప్రజా సమస్యలను గుర్తు చేసే బాధ్యత వహించాలని తెలిపారు. మీడియా ద్వారా వెలువడే ప్రతి కథనం సమాజంపై ప్రభావం చూపుతుందని, ఆ బాధ్యతను గుర్తించి వృత్తిపరమైన విలువలతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం సాయినాథ్ రెడ్డికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్ట్ సాయినాథ్ రెడ్డికి

# జన్మదిన వేడుకలు

### - చించోడ్ శ్రీనివాస్,వడ్ల రమేష్ విశ్వకర్మ శుభాకాంక్షలు తెలిపారు



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 14:** షాద్ నగర్ ప్రముఖ విలేఖరి సాయినాథ్ రెడ్డి  పుట్టినరోజు సందర్భంగా యమ్మీ బేకరీలో  నాయకులు కళాకారులు  చించోడ్ శ్రీనివాస్,వడ్ల రమేష్ విశ్వకర్మ  అందరూ కేక్ కటింగ్ చేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా  చించోడ్ శ్రీనివాస్,వడ్ల రమేష్  మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో రామన్నపేట మండలంలో బీసీల హవా

### - రెండో స్థానంలో ఎస్సీలు

**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 14:** రామన్నపేట మండల వ్యాప్తంగా 24 గ్రామపంచాయతీలో గాను 11 స్థానాలను బీసీలు గెలుచుకోగా ఏడు స్థానాలను ఎస్సీలు కైవసం చేసుకున్నారు మిగతా ఆరు స్థానాల్లో ఐదు స్థానాలు రెడ్డీస్ గెలుచుకోగా ఒక స్థానం వెలమ కైవసం చేసుకున్నారు మొత్తంగా బీసీల్లో అత్యధికంగా గౌడ్స్ నాలుగు స్థానాలను ముదిరాజ్ రెండు స్థానాలను యాదవ్స్ ఒక స్థానం పద్మశాలి ఒక స్థానం పెరిక ఒక స్థానం చాకలి ఒక స్థానం మున్నూరు కాపు ఒక స్థానం గెలుచుకున్నారు ఎస్సీలు ఏడు స్థానాల్లో మాదిగలు ఆరు స్థానాలు మాల ఒక స్థానంలో గెలుచుకున్నారు మొత్తంగా 45 శాతం బీసీ రిజర్వేషన్ పొందగా 29% ఎస్సీలు రిజర్వేషన్ పొందారు 25% ఓసీలు రిజర్వేషన్ పొందారుపార్టీల వారీగా ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ ఏడు స్థానాలను గెలుచుకోగా సిపిఎం పార్టీ రెండు స్థానాలను టిఆర్ఎస్ బలపరిచినఇండిపెండెంట్ ఒక స్థానంమిగిలిన 14 స్థానాల్లో కాంగ్రెస్ సర్పంచులుగా ఎన్నికైనదికాంగ్రెస్ పార్టీ 58% గెలుపొందగా టిఆర్ఎస్ పార్టీ 29% ఇండిపెండెంట్ సిపిఎం కలిపి 12 శాతం గెలుపొందినారు